# టైటాన్ సోమశేఖరరెడ్డి ఆత్మహత్య

నెల్లూరు ట్రంకురోడ్డులోని టైటాన్ గడియారాల షోరూం అధినేత తక్కెళ్ళపాడు సోమశేఖరరెడ్డి తన ఇంట్లోనే తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకొన్నారు. టౌన్లో సంచలనం సృష్టించింది ఈ దుర్ఘటన. సోమశేఖరరెడ్డి స్థితిపరుడు, ఆస్తిపాస్తులు దండిగా వున్నాయి. చాలా కాలం నుంచి టైటాన్ గడియారాల వ్యాపారం చేస్తున్నారాయన. నెల్లూరుతోపాటు, విశాఖపట్నం, మద్రాస్ నగరాలలో కూడా ఆయనకు టైటాన్ షోరూం లున్నాయి. ఇటీవల కాలంలో ఈ వ్యాపారంలో నష్టాలు పెరిగిపోయాయట. అప్పులిచ్చిన బ్యాంకులు ఒక పక్క, స్టాక్ సరఫరా చేసిన టైటాన్ కంపెనీ మరొక ప్రక్క బాకీల కోసం వత్తిడి పెంచినట్లున్నాయి. దానిని తట్టుకోవడం అతని తరం కాలేదు. 24తేది ఉదయం టైటాన్ కంపెనీ అధికారులు నెల్లూరులోని షోరూం స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించుకొన్నారట. అది తెలిసి సంబంధిత బ్యాంక్ కూడా షోరూంకు తాళాలు వేయడానికి ప్రయత్నించిందట. కొంత గడువు ఇస్తే ఏదో ఒక రకంగా సమస్యను పరిష్కరిస్తానని సోమశేఖరరెడ్డి చేసిన విజ్ఞప్తిని బ్యాంక్ అధికారులు, కంపెనీ ఉద్యోగులు కూడా వినిపించు కొన్నట్లు లేదు. తాము పుట్టి పెరిగిన వూరులో తమ ఆస్థిని జప్తు చేశారంటే అవమానంగా భావించి దానిని నిలువరించడం వీలుకాక ఈ దురదృష్టకర నిర్ణయానికి వచ్చినట్లున్నాడు సోమశేఖర రెడ్డి.

ఆ రోజు నెల్లూరులోని ఇంట్లో ఆయన ఒక్కడే వున్నాడట. ఉదయం 8గంటల సమయంలో తమ గుమస్తాను హోటల్ గదిలో వున్న టైటాన్ కంపెనీ ఉద్యోగిని పిల్చుకరమ్మని పంపి, పని వాడిని బయటకు వెళ్లమని చెప్పి; ముందు గదిలోని సోఫాలో పడుకొని, రివాల్వర్ కణతకు ఆనించుకొని కాల్చుకున్నాడు సోమశేఖరరెడ్డి. అది ఆయన స్వంత రివాల్వర్, లైసెన్స్ కూడా వుంది. అంత దగ్గరి నుంచి కాల్చుకోవడం వల్ల క్షణాలలో ప్రాణం పోయింది; తుపాకి శబ్దం విని ఇంటిపై నుండే వారు పరుగున వచ్చి చూసేసరికే విగతజీవుడై పోయాడాయన. ఆ దృశ్యం చూసిన వారందరికీ కళ్లలో నీళ్లు తిరిగాయి. హృదయం ద్రవించి పోయింది. వారి కుటుంబ సభ్యుల ఆవేదన వర్ణనాతీతం. నిజానికి సోమశేఖరరెడ్డికి వున్న అప్పుల కంటే ఆస్తులు ఎక్కువ. ఏ ఒక్క ఆస్థిని అమ్మినా ఈ అప్పు తీరిపోయుండేదని చెప్తున్నారు. మానసిక వత్తిడితో ఉద్రేకానికిలోనై బలహీన క్షణంలో ప్రాణం తీసుకున్నట్లున్నాడు పాపం.

ఇది స్పష్టమైన ఆత్మహత్య కావడంతో పోలీసులు చేయగల్గింది కూడా ఏదీ లేదు. అయితే ఎందువల్లనో సోమశేఖరరెడ్డి తన ఆత్మహత్యకు కారణం పేర్కొంటూ జాబు ఏదీ రాసి పెట్టలేదు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలున్నారు. మొదటి కుమార్తెకు వివాహమై అమెరికాలో స్థిరపడి వున్నారట. రెండో కుమార్తె ఇంకా చదువుకొంటున్నది. వారి కుటుంబానికి మా సానుభూతి.


**జమీన్‌రైతు**

వెంకటరమణ విలాస్ మిద్దెపై, పొగతోట, నెల్లూరు. ఫోన్: 2327354

**చందా**

సంవత్సరానికి రూ.150లు

విదేశాలకు రూ. 800లు

చెక్కు ద్వారా చందా చెల్లించువారు అదనంగా బ్యాంక్ కమీషన్ రూ.40లు కలిపి పంపండి.



నూతన సంవత్సర

సంక్రాంతి కానుకగా

జెంట్స్ రెడీమేడ్స్

సూటింగ్స్ & షర్టింగ్స్‌పై

**15%**

రియల్ డిస్కౌంటు

**విమల్ జంక్షన్**

కాపువీధి :: నెల్లూరు - 1

ఫోన్: 2325420


# సణుగుడు

* ఈ అవమానం దళితులదొక్కరిదే కాదు

రాష్ట్రంలో పలు చోట్ల బడిపిల్లలు మధ్యాహ్న భోజనం తినడానికి నిరాకరించారట. ఈ పథకం అమలు తీరులో సాధక బాధకాలు చూడడానికి ప్రభుత్వం ఒక రోజు ప్రయోగాత్మకంగా అన్నం పెట్టబోతే ఎదురైన చేదు అనుభవం ఇది. పిల్లలు అన్నం తినకుండా వెళ్లిపోవడానికి కారణం - దాన్ని దళితులు వండి వార్చడమట. దినపత్రికలు ఈ వార్తను సర్వసాధారణంగా వ్రాసి పారేశాయి. పాఠకులు ఉదాసీనంగా దాన్ని చదివి మర్చిపోయారు. ప్రభుత్వం కూడా ఇది పెద్ద విషయం కాదన్నట్లు గమ్మునుండి పోయింది. తెలంగాణాలో అటు కోస్తాకు కేంద్రమైన గోదావరి జిల్లాలో జరిగాయి ఈ సంఘటనలు.

అభం శుభం తెలియని బడి పిల్లలు ఇంత క్రూరమైన రీతిలో అంతరించిపోయింది అనుకున్న ఒక సామాజిక దురాచారాన్ని పాటించడానికి కారణం ఏమిటి? కారకులు ఎవరు? ఆ పసి పిల్లలు అట్లా విస్తరి ముందు నుంచి లేచిపోతే వంట చేసిన దళితుల మనస్సులు ఎంతగా గాయపడి వుంటాయో వూహించడానికే బాధగా వుంది. దళితులు చేసిన నేరమేమిటి? దళిత కులంలో పుట్టడమే వారి పాపమా? ఎప్పుడో 50ఏళ్ల క్రితం ఈ సంఘటన జరిగివుంటే అర్థం చేసుకోవచ్చు. కాని అంటరానితనం నిర్మూలన కోసం కొన్ని దశాబ్దాల పాటుగా ఉద్యమం నడిచిన తర్వాత, ప్రభుత్వాలు కఠినాతి కఠిన చట్టాలు చేసిన తర్వాత కూడా ఆ విషపు పురుగు పసి మెదళ్లలో ఎట్లా స్థావరం ఏర్పాటు చేసుకోగల్గుతున్నది? ఎట్లా సజీవంగా వుండగల్గుతున్నది. ఈ కోణంలో మహాత్మాగాంధీ నుంచి నేతలు చేసిన కృషి సమస్తం బూడిదలో పోసిన పన్నీరేనా?

**డోలేంద్ర**

అగ్రవర్ణాలు, దళిత కులాల మధ్య తేడాలు అంతరాలు నేను చర్చించదలుచుకోలేదు. వాటిపై కొన్ని లక్షల సంపుటాలకు సరిపడా వాదోపవాదాలు జరిగాయి. దళిత కులం పట్ల సామాజిక వివక్షతకు గల చారిత్రక, సాంఘిక కారణాల జోలికి కూడా నేను పోదలచలేదు; వాటి గురించి కూడా సిద్ధాంత గ్రంథాలు పుంఖాను పుంఖాలుగా వెలువడ్డాయి. నేను అడగదలచుకొన్న ప్రశ్న ఒక్కటే - దళిత కులాన్ని హేళన చేస్తూ అన్నం తినకుండా వెళ్లిపోయిన పిల్లల మనస్సుల్ని మార్చడానికి, తామెంత క్రూరమైన నేరానికి పాల్పడింది వారికి వివరించి చెప్పడానికి, వారిని

తరువ 7వ పేజీలో


## నెల్లూరు జిల్లా ప్రజానీకానికి 2003 నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఈ ఏడాది మీ జీవితం

నిత్యనూతన వసంతం కావాలని,

ప్రతి యిల్లు ఆనందాల

లోగిలిగా మారాలని

మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

**ఆదాల ప్రభాకర రెడ్డి**

మాజీ గృహనిర్మాణ శాఖామాత్యులు

ఎమ్మెల్యే, అల్లూరు

# వడియాలా? రైలు పట్టాలా??

కావలి- అల్లూరు రోడ్డు స్టేషన్ల మధ్య ఈనెలలో పలుసార్లు రైలు పట్టాలు విరిగిపోయాయి. రైల్వే సిబ్బంది పున్నతాధికారులకు ఈ విషయం తెలియ జేయక నిబంధనలకు విరుద్ధంగా అప్పటి కప్పుడే వెల్డింగ్ చేసి ఈ లైన్లపై రైళ్లు వదిలేస్తున్నారు. దీని మూలంగా మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నెల 16తేది బోగోలు గేటువద్ద, 19తేది చిట్టగుంట - అల్లూరు రోడ్డు మధ్య ఒకేరోజు మూడుచోట్ల, 22తేది కావలిలో చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌కు పెద్ద గండం తప్పింది. రైలు పట్టాలు

## జిల్లావార్తలు

విరిగినప్పుడు రైల్వే సిబ్బంది కంట్రోలర్‌కు తెల్పి ఆ మార్గంలో లైన్‌బ్లాక్ ఆర్డర్ పొందాలి. అనంతరం ఎర్రజెండాలు రైల్వేట్రాక్ ఇరువైపులా పెట్టి గ్యాంగ్‌మెన్లు ఎటువంటి ట్రాలీలు, రైళ్లు రాకుండా చూస్తారు. అనంతరం వెల్డింగ్ పనులు చేస్తారు. వెల్డింగ్ పనులు అయిన ఐదు గంటల వరకు రాకపోకలు నిషేధించాలి. ఆ తర్వాత వీటిని వదలాలి. ప్రస్తుతం వెల్డింగ్ చేసిన వెంటనే రైళ్లను వదిలేస్తున్నారు. గతంలో ట్రాక్ వెల్డింగ్ చేయకుండా పట్టాకు పట్టాకు మధ్య కొంత గ్యాప్ వుంచి ఫిష్ ప్లేట్లు అమర్చేవారు. దీనివల్ల ప్రమాదాలు అసలుండేవి కావు. వెల్డింగ్ పద్ధతి వచ్చాక శీతాకాలంలో పట్టాలు సంకోచించడం, ఎండాకాలంలో వ్యాకోచించడం మూలంగా తరచూ పట్టాలు విరిగి పోతున్నాయని రైల్వే ఉద్యోగులు చెబుతున్నారు. పట్టాల మధ్య నాణ్యమైన కంకర వాడక పోవడం వల్ల కూడా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. నెల్లూరు - కావలి మార్గంలో పెద్ద రైలు ప్రమాదం సంభవించక ముందే రైల్వే అధికారులు మేలుకోవడం మంచిది.

### రాపూరులో మళ్లీ దొంగనోట్లు

రాపూరు ఈ మధ్య అనేక అక్రమ కార్యకలాపాలకు నిలయమైంది. స్మగ్లింగ్, దొంగనోట్ల ముద్రణకు స్వర్గధామమయ్యింది. గత ఏడాది రాపూరులో 500రూపాయల దొంగనోట్లు తయారీని హైదరాబాద్ పోలీసులు వచ్చి పట్టుకొనే వరకు ఎవరికీ పొటిడి లేదు. హైదరాబాద్ పోలీసులు స్కానింగ్ మిషన్, కంప్యూటర్, ప్రింటర్‌తో పాటు రెండులక్షల రూపాయల దొంగనోట్లు పట్టుకున్నారు. ఈ సంఘటన జరిగాక కొన్నాళ్లు కనపడకుండా పోయిన దొంగనోట్లు మళ్లీ ఈ మధ్య దర్శనమిస్తున్నాయి. 20రూపాయల దొంగనోట్లు విరివిగా కాంట్రాక్టర్లు చలామణి చేస్తున్నట్లు విశ్వసనీయంగా

తొరవ 8వ పేజీలో

# దుర్మార్గం! ఈ దురాచారం!!

నాగరిక సమాజంలోనూ అనాగరిక ఆనవాళ్లను, ఆటవిక సాంప్రదాయాలను ఆత్మకూరు మండలంలోని దేపూరు గ్రామ పెద్దలు జాగ్రత్తగా కాపాడుతున్నారు. నీచాతి నీచమైన రీతిలో అగ్రకుల దురహంకారులు, దళితులపై కుల వివక్షత పేరుతో జులుం ప్రదర్శిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 55ఏళ్లయినా ఆత్మకూరు మండలం దేపూరు గ్రామంలో అంటరానితనం దురహంకారం నేటికీ కొనసాగుతూంది. గ్రామంలోని షెడ్యూల్ కులాలు, తెగల ప్రజలకు టీ బంకుల్లో రెండుగ్లాసుల పద్ధతి అమలులో వుంది. ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రత్యేకంగా అట్టిపెట్టిన గ్లాసుల్లో టీ ఇస్తుంటారు. మంచినీటి బావి వద్ద నీళ్లు స్వంతంగా తోడుకొనేందుకు వీలు లేదు. అగ్రకుల మహిళలు బావినీళ్లు తోడి పోసే వరకు ఖాళీ బిందెలు పెట్టుకొని ఎదురు చూడాల్సిందే. గ్రామంలో ఈ వర్గాల ప్రజలు సైకిల్‌ఎక్కి తొక్కకూడదు. గ్రామ సరిహద్దులు దాటాక సైకిల్ ఎక్కాలి. ఎద్దులబండిలో పోతున్నప్పుడు అగ్రకులస్తులు ఎదురొస్తే బండి దిగి దాన్ని ఆపేయాలి. అగ్రకులస్తులు పోయాక బండిఎక్కి పోవాలి. ఆర్టీసి బస్సుల్లో అగ్రకులస్తులు ఎక్కినప్పుడు తక్కువ కులస్తులుగా చిన్నచూపుకు నోచుకుంటున్నవారు సీట్లలో కూర్చోకూడదు. ఆ ప్రాంత అధికారులకు ఈ విషయాలన్నీ తెలిసినా పట్టించుకోరు. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకొనే ఈ దుర్మార్గపు దురాచారాలను అధికారులు అరికట్టాల్సిన అవసరం వుంది.

### సర్పంచ్ డ్రామా - తప్పించుకొన్న దొంగలు

బోగోలు సర్పంచ్ గొట్టిటి సుజాత ఆత్మహత్యా యత్నం డ్రామా ఆడి నేరచరితులైన తన కుమారుడు, సోదరుని పోలీసుల నుంచి రక్షించుకొన్న వైనం చర్చనీయాంశమయ్యింది. కప్పరాళ్లతిప్పకు చెందిన సుజాత తోపాటు ఆమె కుటుంబీకులకు పెద్ద నేరచరిత్ర వుంది. జిల్లాతోపాటు బయట ప్రాంతాల్లో

**అగ్రకులాల చెప్పుల కింద నలుగుతున్న అభాగ్యులు**

జరిగిన పలు నేరాలతో వీరికి సంబంధం వుంది. ఎవరూ దొరకనట్టు అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు సుజాతను సర్పంచ్‌ను చేసి పెట్టారు. కప్పరాళ్లతిప్ప దొంగలకు ఒక ప్రత్యేకత వుంది. దొంగతనాలు చేస్తూ దేశంలో ఎక్కడున్నా డిశంబర్‌లో జరిగే క్రిస్టమస్ పండుగకు ఇక్కడకు వస్తారు. పలు నేరాలతో సంబంధమున్న సుజాత కుటుంబీకులు వచ్చారన్న సమాచారంతో కావలి పోలీసులు సోమవారం వేకువ జామున సర్పంచ్ ఇంటిని చుట్టుముట్టారు. దీంతో సుజాత వంటిపై కిరోసిన్ పోసుకొని తన గడప తొక్కితే ఆత్మహత్యా యత్నం చేసుకొంటానని హెచ్చరించింది. దీంతో పోలీసులు మరో మార్గం లేక వెనుదిరిగారు. సర్పంచ్‌పై ఎటువంటి కేసు నమోదు చేయకుండా అధికార పార్టీ నేతలు పోలీసులపై వత్తిడి చేసినట్లు తెలిసింది.

### కండలేరు డ్యాం కాలనీల్లో జూదం


కండలేరు డ్యాం కాలనీల్లో జూదం జోరుగా సాగుతూంది. డ్యాం క్రింద ప్రభుత్వ కాలనీలో పలు క్వార్టర్లు ఖాళీగా వుండంతో ఉద్యోగులంతా కలసి వీటిని జూదగృహాలుగా మార్చేశారు. చిన్నా, పెద్ద వుద్యోగులనే తేడా లేకుండా దినాలు, ఏళ్లు మిగతా సిబ్బంది ఆఫీసుకు వెళ్లి సంతకం పెట్టి వెనువెంటనే జూదగృహాలకు వచ్చేస్తున్నారు. కాంట్రాక్టర్లు ఉద్యోగులకు పెట్టుబడి పెడుతున్నారు. ఆట మధ్యలో మద్యాన్ని సైతం సేవిస్తున్నారు. కండలేరు ఉద్యోగులు విధులు మాని జూదంలో మునిగితేలడం దారుణం. డ్యామ్‌లో అన్ని విషయాలు పర్యవేక్షించే ఉన్నతాధికారులు ఈ విషయాలను పరిశీలించి తమ శాఖ ఉద్యోగులను అదుపులో పెట్టాల్సి వుంది.

### చల్లకాలువపై బ్రిడ్జి కట్టరా?

గూడూరు పాత బస్టాండ్, పంబలేరు మీదుగా నెల్లూరుకు వచ్చే దారి

తొరవ 13వ పేజీలో


నూతన సంవత్సర శుభాకాంక్షలు



2003 సంవత్సరం ప్రజల జీవితాల్లో సిరిసంపదలు, సుఖశాంతుల వెలుగుదివ్వెలను వెలిగించాలని కోరుకుంటూ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు సమర్పించుకుంటున్నాను.

... కంభం విజయరామిరెడ్డి,
ఎమ్మెల్యే, ఉదయగిరి

# వ్యవస్థాగత సంస్కరణలు మరియు సంపూర్ణ పారిశుధ్య పథకములు

## నెల్లూరు జిల్లా

### పైలట్ ప్రాజెక్టు (సెక్టారు సంస్కరణలు)

మన రాష్ట్రంలో వ్యవస్థాగత సంస్కరణల కోసం ఎంపిక కాబడిన ఏడు పైలట్ జిల్లాలలో నెల్లూరు జిల్లా ఒకటి. భారత ప్రభుత్వం వారు రూ.37.40కోట్ల భాగస్వామ్యంతో రూ 2.60 కోట్ల ప్రజల భాగస్వామ్యంతో వెరసి రూ. 40కోట్ల అంచనాతో మంచి నీటి పథకాల నిర్మాణానికి వ్యవస్థాగత సంస్కరణలతో మంజూరీ చేయడం జరిగినది.

**ముఖ్యోద్దేశం**

ఎ). ప్రజల అభీష్టం మేరకు సేవలను సౌకర్యాలను అందించుట, ప్రజల భాగస్వామ్యాన్ని ఉపయోగించుకొనుట.

బి) నిర్మాణ వ్యయంలో 10శాతం భరించుట, నిర్వహణ, యాజమాన్య బాధ్యతలను వినియోగదారులే పూర్తిగా వహించుట.

సి) 10శాతం భాగస్వామ్యంతో 500 పాఠశాలలకు మంచినీటి వసతి కల్పించుట.

**ఇప్పటి వరకు జిల్లాలో సాధించిన ప్రగతి**

| | | |
|---|---|---|
| ఏర్పడిన త్రాగునీటి మరియు పారిశుధ్య కమిటీలు | : | 55 |
| రిజిష్టర్ చేయబడినవి | : | 39 |
| ఖరారు కాబడిన సాంకేతిక నమూనాలు | : | 37 |
| భాగస్వామ్యం అందచేసిన మజరాలు | : | 35 |
| భాగస్వామ్యం మొత్తం | : | రూ 27.625 లక్షలు |
| మంజూరీ కాబడిన మంచినీటి పథకములు | : | 35 |
| అంచనా విలువ | : | 603.40లక్షలు |
| పాఠశాలలలో మంచినీటి పథకములు | : | 92 |
| అంచనా విలువ | : | రూ.36.80లక్షలు |

అన్ని పనులు పురోగతిలో కలవు

### సంపూర్ణ పారిశుధ్య పథకము

భారత ప్రభుత్వం వారు గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచుటకు తద్వారా గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ మరియు మనోవికాసాభివృద్ధికి రూ. 11.29 కోట్ల వాటాతో, రూ. 3.27కోట్ల రాష్ట్ర భాగస్వామ్యంతో, రూ.2.44కోట్ల ప్రజల భాగస్వామ్యంతో వెరసి రూ. 17కోట్ల అంచనాతో సంపూర్ణ పారిశుధ్య పథకం మంజూరీ చేయడం జరిగినది.

**ముఖ్యోద్దేశం**

ఎ) 1,92,000 మంది దారిద్ర్య రేఖకు దిగువనున్న వారికి ఒక్కొక్కటి రూ.750/- నగదు మరియు 2 క్వింటాళ్ల బియ్యంతో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుట.

బి) పాఠశాలలలో మరుగుదొడ్లు ఒక్కొక్కటి రూ.20,000/- వంతున 10శాతం విద్యాకమిటీల భాగస్వామ్యంతో 203 యూనిట్లు నిర్మించుట

**ఇప్పటి వరకు సాధించిన ప్రగతి**

| | | |
|---|---|---|
| వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరీ కాబడినవి | : | 17519 |
| పూర్తి కాబడినవి | : | 1869 |
| పాఠశాలలలో మరుగుదొడ్లు మంజూరీ కాబడినవి | : | 92 |
| అంచనా విలువ | : | రూ 18.40 లక్షలు |

పనులు పురోగతిలో కలవు.



జి. అనంతరాము
జిల్లా కలెక్టర్ మరియు ఛేర్మన్, NDWSC

డా॥ ఎం. జగన్మోహన్
ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ, NDWSC

పి. చెంచలబాబు యాదవ్
ఛేర్మన్, జిల్లాపరిషత్ మరియు, NDWSM



# నూతనసంవత్సర శుభాకాంక్షలు



ఈ నూతన సంవత్సరం మీ జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రతి ఇల్లు కళకళలాడాలని ఆకాంక్షిస్తూ గూడూరు నియోజక వర్గ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేస్తున్నాను.



...బల్లి దుర్గాప్రసాద్
ఎమ్మెల్యే, గూడూరు


# జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘము లిమిటెడ్, నెల్లూరు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1,12,040 మంది షెడ్యూల్డ్ కులముల వారి ఆర్థిక అభ్యున్నతికి 2002 - 2003 సం.నకు 18,075.21లక్షల రూపాయలను కేటాయించబడినవి.**
**నెల్లూరు జిల్లాకు 6,053 మంది షెడ్యూల్డ్ కులముల వారికి లబ్ధి చేకూర్చుటకు 804.66 లక్షల రూపాయలు ఖర్చు చేయుటకు నిర్దేశించబడినది.**

| 2002 - 2003 సం.షెడ్యూల్డ్ కులముల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలు (లక్షల రూ.లలో) | | | | | | పథకములకు నిధులను మంజూరు చేయు విధానము (రూ.లలో) | | | | | | | | ఋణము తిరిగి చెల్లించు విధానము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| వ.నెం. | పథకములు | యూనిట్ విలువ | మంజూరైన యూనిట్లు | లబ్ధిదారుల సంఖ్య | కేటాయించిన మొత్తం | యూనిట్ విలువ | ఎస్.జి.యస్.వై సబ్సిడీ | కార్పొరేషన్ సబ్సిడీ | కార్పొరేషన్ లోన్ | యన్.యస్.ఎఫ్.డి.సి లోన్ | యన్.యస్.ఎఫ్.డి.సి లోన్ | బ్యాంకు లోన్ | లబ్ధిదారుని వాటా | మారటోరియం పీరియడ్ పోను అప్పు మొత్తంను సం॥కు 7% వడ్డీతో ఈ దిగువ తెలుపబడిన వాయిదాలలో జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘము లిమిటెడ్, నెల్లూరువకు చెల్లించవలెను. |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 1. | భూమి కొనుగోలు పథకము | 0.400 | 100 | 100 | 40.00 | 40,000 | 30%లేదా 10000 ఏది తక్కువైతే అది | - | 20% (8000/-) | 50% లేదా బ్యాలన్స్ (22,000/-) | - | - | - | 10వార్షిక వాయిదాలు |
| 2 | బోర్‌వెల్స్ | 0.528 | 150 | 1200 | 79.20 | 52,800 | - | 50% (26,400/-) | 35% (18,480/-) | - | - | - | 15% (7,920/-) | 10వార్షిక వాయిదాలు |
| 3. | వ్యవసాయబావులు | 0.325 | 100 | 500 | 32.50 | 32,500 | - | 100% (32,500/-) | - | - | - | - | - | - |
| 4. | ఎలక్ట్రికల్ మోటార్స్ (5హెచ్‌పి)/ ఆయిల్ ఇంజన్లు | 0.145 | 250 | 1250 | 36.25 | 14,500 | - | 50% (7,250/-) | 50% (7,250/-) | - | - | - | - | 7వార్షిక వాయిదాలు |
| 5. | ఫిల్టర్ పాయింట్లు / ఎలక్ట్రికల్ మోటార్లు | 0.242 | 30 | 300 | 7.26 | 24,200 | - | 50% (12,100/-) | 50% (12,100/-) | - | - | - | - | 10వార్షిక వాయిదాలు |
| 6. | ఎత్తిపోతల పథకం | 2.000 | 10 | 70 | 20.00 | 2,00,000 | - | 50% (1,00,000/-) | 50% (1,00,000/-) | - | - | - | - | 10వార్షిక వాయిదాలు |
| 7. | విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు | 0.050 | 400 | - | 20.00 | 5,000 | - | 100%(5,000/-) | - | - | - | - | - | - |
| 8. | పండ్ల తోటల పథకం | 0.050 | 600 | 600 | 30.00 | 5,000 | 50%(2,500/-) | - | - | 50%(2,500/-) | - | - | - | 10వార్షిక వాయిదాలు |
| 9. | భూమి అభివృద్ధి పథకం | 0.050 | 100 | 100 | 5.00 | 5,000 | - | 100%(5,000/-) | - | - | - | - | - | - |
| 10. | యన్.ఎస్.ఎఫ్.డి.సి. స్వయం ఉపాధి పథకములు | 1.000 | 75 | 75 | 75.00 | 1,00,000 | - | 50% లేదా (10,000/-) ఏది తక్కువైతే అది | 20% (20,000/-) | బ్యాలెన్స్ | - | - | 5% (5,000/-) | 60 నెలసరి వాయిదాలు |
| 11. | బ్యాంకు లింకేడ్ స్వయం ఉపాధి పథకములు | 0.500 | 751 | 751 | 375.50 | 50,000 | - | 30% లేదా (10,000/-) ఏది తక్కువైతే అది | 20% (10,000/-) | - | - | 50% (30,000/-లేదా మిగిలిన మొత్తం | - | 36 నెలసరి వాయిదాలు |
| 12. | మైక్రోక్రెడిట్ | 0.750 | 50 | 750 | 37.50 | 75,000 | - | - | - | 100%(75,000/-) | - | - | - | 10 నెలసరి వాయిదాలు |
| 13. | ఇతర శిక్షణా కార్యక్రమాలు | 0.070 | 215 | 215 | 15.05 | 7,000 | - | EMF సబ్సిడీ 100%(7,000/-) | - | - | - | - | - | |
| 14. | ఫ్లేయర్స్ టానర్స్ మరియు కాబ్లర్స్ (చర్మకారుల పథకం) | 0.200 | 75 | 75 | 15.00 | 20,000 | - | 50%(10,000/-) | 20%(4,000/-) | - | - | 30%(6,000/-) | - | 15వాయిదాలు (4నెలలకు ఒకసారి) (5సం॥ములలో తిరిగి చెల్లించాలి) |
| 15. | మాతమ్మ/జోగినుల పునరావాసం | 0.200 | 20 | 20 | 4.00 | 20,000 | - | 50%(10,000/-) | 50%(10,000/-) | - | - | - | - | 10వార్షిక వాయిదాలు |
| 16. | పాకీ పని వారల పునరావాసం (ఆల్టర్ మార్ట్) | 0.200 | 9 | 47 | 9.40 | 20,000 | - | NSLRS సబ్సిడీ 50%(10,000/-) | 20%(4,000/-) | - | 30%(6,000/-) | - | - | 60 నెలసరి వాయిదాలు |
| 17. | అవగాహన కార్యక్రమములు | 3.000 | - | - | 3.00 | - | - | EMFసబ్సిడీ 100% | - | - | - | - | - | |
| | | మొత్తం | 2935 | 6053 | 804.66 | | | | | | | | | |

**పి.సి.పి.రాజా**, యం.ఏ.(లిట్.)
ఎగ్జిక్యూటివ్ డైరక్టర్
జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘము లిమిటెడ్, నెలూరు.



**జి.అనంతరాము**, ఐ.ఏ.ఎస్.
జిల్లా కలెక్టర్ / ప్రెసిడెంట్
జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘము లిమిటెడ్,నెలూరు.

## జిల్లావార్తలు

5వ పేజీ తరువాయి

తెలిసింది. ఈ ప్రాంతంలో ఒక ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థ కాంట్రాక్ట్ పనులు చేస్తూంది. ఈ సంస్థలోని ఉద్యోగులు కూలీలకు ఇస్తున్న కొన్ని డబ్బుల్లో అధిక భాగం నకిలీవని తెలుతోంది. వ్యాపారస్తులు ఈ నోట్లను గుర్తించి తీసు కోను నిరాకరించారు. కొందరు ఈ నోట్లను కాల్చివేయగా మరికొందరు కాంట్రాక్ట్ పని వద్ద వీటిని ఇచ్చిన వారిని నిలదీస్తున్నట్లు తెలిసింది.

### మధ్యాహ్న భోజనమా - దేవుని ప్రసాదమా?


ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం దేవుని ప్రసాదంలా వుందని పలువురు విద్యార్థినీ, విద్యార్థుల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి రెండవ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ పథకానికి ఈ నెల23తేది పెట్టిన మోడల్ భోజనం విద్యార్థుల కడుపు ఏ మాత్రం నింపలేక పోయింది. ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం లెక్క కట్టి ఇచ్చే 100గ్రాముల బియ్యం. 1-25 పైసలు డబ్బులతో వారంలో ఒకరోజు తీపి పొంగలి. మరోరోజు కారం పొంగలి. కిచిడి. అన్నం సాంబారు. పులిహోర. కోడిగుడ్డు లేకుంటే అరటిపండు పెట్టాలి. వీటిని వండి వార్చాల్సిన డ్వాక్రా. పొదుపు సంఘాలు. విద్యా కమిటీ ఛైర్మన్లు ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో ఈ పనులు చేయలేమని చేతులెత్తేశారు. ఆదిలోనే హంసపాదన్నట్లు చిట్టమూరులో దళితులు వండితే తాము తినలేమని అగ్రవర్ణాలవారు తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లిపోగా. కలువాయి మండలం తెలుగురాయపురంలో హరిజనులు. అరుంధతీయులు వండితే తినమంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఇచ్చే మొత్తంతో తాము వండి వార్చలేమని అన్ని ఏజన్సీలు జిల్లా కలెక్టర్ మంగళవారం నెల్లూరులో నిర్వహించిన సమావేశంలో స్పష్టం చేశాయి. ఆయన ఈ విషయం సిఎంకు చెబుతానన్నారు. నామ్‌కే వాస్తేగా ప్రభుత్వాలు సుప్రీం కోర్టు తీర్పును శిరసావహించాలని ఈ పథకం చేపట్టడంతో ఈ ఇబ్బందులన్నీ వచ్చిపడ్డాయి.

### ప్రజల ప్రాణాలు

మొదటి పేజీ తరువాయి

ఫ్యాక్షనిస్టుల ముసుగులో అధికార పార్టీ నేతలు, వారు ముడుపులు తిన్నారు కాబట్టి పాటించవల్సిన నాణ్యత తమకు వీలు కాదు అని కాంట్రాక్టర్లు, మా లంచాలు మాకు వస్తే చాలు, నాణ్యతతో మాకేమి పని అని అధికారులు వ్యవహరించడం మొదలు పెడితే ఇక ఒక్క రైలు అయినా పట్టాల మీద నడుస్తుందా? ప్రజల ప్రాణాల కంటె సంపాదనే ముఖ్యమనుకునే నీచుల ఆటలు ఇలా కొనసాగవల్సిందేనా?

ఫ్యాక్షనిస్టుల దుర్మార్గాలు, బెంచర్ దౌర్జన్యాలు అణిచి వేస్తామని కంటి తుడుపుకు చెప్పడమే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఆ కోణంలో చిన్నపాటి ప్రయత్నం కూడా చేయడం లేదు. రాయలసీమ మొత్తం మీద బెంచర్ దౌర్జన్యాలకు పాల్పడని తెలుగు ఎమ్మెల్యే ఎవరూ లేరు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గట్టు భీముడు సోదరుడు సికింద్రాబాద్ రైల్వే కార్యాలయంలో టెండర్లు వేయడానికి వచ్చిన కాంట్రాక్టర్లపై దాడి చేయడం; పోలీసులు గట్టు తిమ్మప్పను అరెస్ట్ చేయడం పత్రికలలో చదివే వుంటారు అందరు. ఆ తిమ్మప్పను తెలుగుదేశం పార్టీ నుంచి బహిష్కరించినట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే ఆ ప్రక్క రోజే, తిమ్మప్ప జైలు నుంచి విడుదలైనాడు; నేరుగా తెలుగు దేశం ప్రధాన కార్యాలయానికి వచ్చి పార్టీ సమావేశంలో పాల్గొనడంతో పాటు. సభ్యత్వ నమోదు పుస్తకాలు తెచ్చి



కేంద్రమంత్రి దిగ్విజయసింగ్ చేతుల మీదుగా జ్యువెల్ ఆఫ్ ఇండియా, విద్యారత్న అవార్డులందుకొంటున్న ఇన్‌ఫెంట్ జీసస్ స్కూల్ అధినేత్రి సిస్టర్ అల్లం జోస్లిన్. ఫోటోలో మాజీ ఎన్నికల కమీషనర్ కృష్ణమూర్తి వున్నారు.

ఇచ్చాడు. అంటే దీని అర్థం అరెస్ట్, బహిష్కరణ కేవలం జనాన్ని మభ్య పెట్టడానికి మాత్రమే జరిగాయనే కదా? ప్రభుత్వం తమ పార్టీ ఫ్యాక్షనిస్టులపట్ల ఇంత సరళంగా వ్యవహరించబట్టే వారు బరితెగించి పోతున్నారు.


మామూలు దోపిడీ సరే - పాతిక మంది ప్రాణాలు తీసిన ప్రమాదానికి కారకులైన వారి పట్ల తమ పార్టీ వారు అనే సానుకూల వైఖరి చూపడం ఎక్కడి మానవత్వం? తెలుగు దేశం నేతలైతే ప్రజల ప్రాణాలు తీసేందుకు లైసెన్స్ వస్తుందా? మనం నాగరిక సమాజంలో వున్నామా లేక ఆటవిక రాజ్యంలో వున్నామా?





CMC Limited
(A Govt. of India Enterprise)
40% Less On CIT, DST, eDAST and All Short Term Courses
JOIN ONE SHORT TERM COURSE, GET ANOTHER COURSE FREE
BASICS FREE
Opp. Sai Baba Mandir, Trunk Road, Nellore-1, Ph: 2306524.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు



వెనుకబడిన, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా **ఈ నూతన సంవత్సరం** ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ కోటి ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నాను.

**పరసా వెంకట రత్నం**
ఎమ్మెల్యే, సూళ్లూరుపేట

---

అందరికీ విద్య - మనందరి బాధ్యత

**అందరికి విద్య** — **ప్రభుత్వ ధ్యేయం**

# జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం (డిపెప్) నెల్లూరు

## డిపెప్ ఆశయాలు ఉద్దేశ్యాలు

- ☆ 5 తరగతి చదువు పూర్తయ్యేలోపే పిల్లలు బడి వదిలివేసే పరిస్థితిని నివారించే ఆశయంనకు జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం అధిక ప్రాధాన్యతనిస్తుంది.
- ☆ ప్రాథమిక పాఠశాల పిల్లలకు అందుబాటులో వుండే విధంగా చేయడం
- ☆ 6 నుండి 11 సం॥రాల వయస్సుగల బాలబాలికలందరినీ ప్రాథమిక పాఠశాలలో నమోదు అయ్యే విధంగా చూడడం.
- ☆ పాఠశాలలో చేరిన తరువాత పిల్లలను తిరిగి బడి మానకుండా వుండే విధంగా చేయడం.
- ☆ ప్రాథమిక తరగతులలోని బాలబాలికలందరికి గుణాత్మకమైన విద్యను అందించుట ద్వారా తరగతికి నిర్దేశించిన సామర్థ్యాలను పెంపొందే విధంగా చేయడం.
- ☆ ప్రస్తుతం ప్రాథమిక తరగతిలో వున్న డ్రాప్ అవుట్ రేటును 5% కన్నా తక్కువ చేయడం. బాలబాలికలలో సామర్థ్య స్థాయిని ప్రస్తుత స్థాయికంటే 25% పెంపుదలను సాధించడం.



జి.అనంతరాము IAS
జిల్లా కలెక్టర్
మరియు ఛైర్మన్ డిపెప్, నెల్లూరు

ఎస్.బంగారయ్య
అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్
డిపెప్, నెల్లూరు



పి.నరసింహారెడ్డి
జిల్లా ప్రాజెక్టు కో - ఆర్డినేటర్
మరియు జిల్లా విద్యాశాఖాధికారి

## సాధించినవి

- ☆ 400 బాల్యాలంభ విద్యాకేంద్రాలు (ఇసిఇ కేంద్రాలు) ప్రారంభం
- ☆ 259 నూతన ప్రాథమిక పాఠశాలల నిర్మాణాలతోపాటు నీటి సౌకర్యం, బాలికల మరుగుదొడ్ల నిర్మాణం.
- ☆ 49 మండల రిసోర్సు కేంద్రముల (మండల ప్రధాన కార్యస్థానము) భవన నిర్మాణం జరుగుచున్నవి.
- ☆ 300 అంగన్ వాడి కేంద్రాలకు అదనపు సౌకర్యం.
- ☆ 2001 - 2002లో సాధించినవి.
- ☆ సార్వజనీక ఎలిమెంటరీ విద్య (యు.ఇ.ఇ) లక్ష్యసాధనకై జిల్లాలో ప్రాథమికంగా 8 మండలాలు ఎంపిక అవి:
- ☆ 1.మనుబోలు 2.చిట్టమూరు 3.తడ 4.పొదలకూరు 5.దుత్తలూరు 6.వింజమూరు 7.వెంకటగిరి 8.ఆత్మకూరు 9.యు.ఇ.ఇ క్రింద ఎంపిక కాబడిన మండలాలలో 8 రెసిడెన్షియల్ బ్రిడ్జి కోర్సులు మరియు కంప్యూటర్స్ సమకూర్చుట.
- ☆ 235 నాన్ రెసిడెన్షియల్ బ్రిడ్జి కోర్సులు ప్రారంభించడం.
- ☆ 423 ప్రత్యామ్నాయ పాఠశాలలు ఏర్పాటు
- ☆ నూతనంగా ఏర్పాటు చేయబడిన పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్లకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం. 106 నూతన ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించడం జరిగింది.
- ☆ 250 ప్రాథమిక పాఠశాలలకు ప్రాథమికోన్నత పాఠశాలలుగా స్థాయి పెంపుదల.
- ☆ 106 భవనవసతిలేని పాఠశాలలకు భవనములు మంజూరు చేయడం జరిగింది.
- ☆ 502 పాఠశాలలకు అదనపు గదులు మంజూరు
- ☆ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మరియు పాఠశాలలలో ప్రవేశము కల్పించుట.
- ☆ మహిళా ఐక్య వేదికలు జిల్లా స్థాయి/మండల స్థాయి/గ్రామ స్థాయిలలో నిర్వహించి బాలికలందరిని పాఠశాలలో చేర్పించుట.
- ☆ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన డ్రైవ్ సందర్భంగా 7651 బడిబయటి పిల్లలను బడిలో చేర్పించడం జరిగింది.
- ☆ చదువుల పండుగ సందర్భంగా 12,149 మంది బడిబయటవున్న పిల్లలను బడిలో చేర్పించడం జరిగింది.
- ☆ బడి బయట వున్న పిల్లలను బడిలో చేర్పించడం కోసం అదనంగా 20 రెసిడెన్షియల్ బ్రిడ్జి కోర్సు క్యాంపుల ఏర్పాటు.
- ☆ 158 అసంపూర్తి భవాలను పూర్తి చేయుటకు 72.6 లక్షలు విడుదల.
- ☆ 11వ ఆర్థిక సంఘం నిధుల నుండి 11 ఉన్నత పాఠశాలలకు 36లక్షలతో 15గదుల నిర్మాణం జరుగుచున్నది.
- ☆ పిల్లలతో పని చేయించడం నేరం.

**బడి ఈడు పిల్లలు ఉండవలసినది బడిలోనే పనిలో కాదు**

అందరికీ విద్య - మనందరి బాధ్యత

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore